**ఆత్మ సంబధమైన కట్టడపురాయి నెం. 83**

# కాబట్టి ఇప్పుడు ఏ శిక్షావిధియు లేదు.

(Therefore Now No Condemnation-83)

రోమా 8: 1-2 ను చదువుదాము.

"కాబట్టి యిప్పుడు క్రీస్తు యేసునందున్న వారికి ఏ శిక్షావిధియు లేదు." శరీరానుసారముగా, లోకకార్యముల వెంబడి నడువని వారు, కాని ఆత్మ సంబంధమైన కార్యముల ప్రకారము నడుచువారు లోకము ఏమి చెపుతుందో దానిని పట్టించుకొననివారు, వారు చూసే వాటిని బట్టి శరీరాను సారముగా నడవనివారు నీవు నీ కన్నులతో చూసే సమస్తము భూసంబందమైనది.

కాని నీ ఆత్మలో, వాక్యము ద్వారా నీవు కార్యములను చూస్తావు, ఆయన ఏమై యున్నాడో, నీవు ఏమైయున్నావో దాని ప్రతిబింబమును చూపేదే దేవుని, చూపుడు అద్దమైయున్నది. హల్లెలూయ! ఓ, అయ్యో! ప్రపంచములో యున్న ఈ ఒక్క గ్రంధము మాత్రమే, నీవు ఎక్కడ నుండి వచ్చావో, నీవు ఎవరవో నీవు ఎక్కడికి వెళ్ళబోవుచున్నావో చెపుతుంది. ఎక్కడైనా ఏ సాహిత్యము పుటనైనా నాకు చూపండి... సైన్సు అంతటిలో లేక దేనితోనైనా, వ్రాయబడిన ప్రతి మంచి పుస్తకములలో, వాటిలో ఏదియు నీకు దానిని చెప్పదు. ఆయన ఏమై యున్నాడో, మరియు నీవు ఏమై యున్నావో చూపునదే, ఇదే దేవుని యొక్క చూపుడు అద్దమై యున్నది. ఆయన ఏమై యున్నది. తరువాత దాని మధ్యలో ఒక వంశావళి యున్నది, అదే నీవు నీయొక్క ఎంపికను చేసికొన్నట్లేతే, నీవు ఏ వంశావళిలోనికి వస్తావో అది చూపుతుంది. అక్కడే నీవున్నావు. "ఒకే ఆత్మ ద్వారా."

ఇప్పుడు 1వ కొరింథీ 12:13 లో దానిని గూర్చి మనము చదువుతాము: ఆ క్రీస్తు యొక్క శరీరము లోనికి మనము ఎలా ప్రవేశిస్తాము? " కరచాలనము ద్వారానా?" కాదండీ! "సంఘములో చేరుట ద్వారానా?" లేదండి! "వెనుకకు, లేక ముందుకు బాప్తీస్మము పొందుట ద్వారానా? "తండ్రీ, కుమార, పరిశుద్ధాత్మ నామములోనా?" యేసుక్రీస్తు నామములోనా? లోయలోని పద్మము, షారోను పద్మము, ఉదయ నక్షత్రముల నామములోనా? నీవు కోరేది ఏదైనా? అది దానితో చేయునది ఏదియును లేదు. అది దేవుని యెదుట మంచి మనస్సాక్షినిచ్చు ప్రత్యుత్తరమే. (1



పేతురు 3: 18-22). మరియు ఇంకనూ వాదించడం, లోలోపల మదన పడటం, రచ్చ చేయటం, విడిపోవటము, మరియు భేదములు ఏర్పర్చటం, అది నిజము. కానీ అవన్నియు మృతమైన కార్యములు! మనము పరిపూర్ణతకు వెళ్ళుచున్నాము.

నేను చేసినది ఆ పనులే. ఒక సేవకుడు బాప్తీస్మము ఇచ్చాడు. అతడు ముందుకు ముంచినా, వెనుకకు ముంచినా, లేక మూడుసార్లు ముంచినా, లేక ఒక్కసారి ముంచినా, లేక అతడు ఎలా బాప్తీస్మమిచ్చినా, అది దానితో చేయునది ఏదియును లేదు. ఎలాగైనా నీవు ఆ సంఘుసహవాసములోనికి బాప్తీస్మము పొందియున్నావు, "నీవు మరణము, సమాధి, పునరుద్ధానములను నమ్ముచున్నానని," ఆ సంఘమునకు బుజువు చేయుచున్నావు. నీవు క్రీస్తు యొక్క మరణము, సమాధి, పునరుద్ధానములయందు విశ్వాసముంచియున్నావు." రోగుల స్వస్థత కొరకు హస్త నిక్షేపణ, అది అద్భుతము. కాని అది అంతయూ సహజమైనది. నీవు ఎంత నిశ్చయముగా జీవించుచున్నావో, అంతే నిశ్చయముగా నీవు తిరిగి చనిపోతావు. అది మరల చనిపోతుంది. ఇప్పుడు మనము వాటన్నిటిని ప్రక్కకు పెట్టి, పరిపూర్ణులగుటకు సాగిపోదము (హెబ్రీ 6:1-3). మనము ఎలా పరిపూర్ణతలోనికి వెళతాము? అదే మనము తెలుసుకోవాలి.

క్రీస్తు పరిపూర్ణుడిగా చేయబడినాడు మనందరి అతిక్రమములను దేవుడు ఆయనపై యుంచాడు. మన అతి క్రమములు కొరకు ఆయన గాయపర్చబడెను. మన దోషములను బట్టి నలుగగొట్టబడెను, మన సమాధానార్థమైన శిక్ష ఆయన మీద పడెను 2:21-25), ఆ శరీరములోనికే మనము ప్రవేశించాలి. అదే శరీరమైయున్నది. ఎందుచేత ! నీవు ఆ శరీరములో యున్నట్లైతే, నీవు ఎన్నడూ తీర్పును చూడవు, నీవు ఎన్నడూ మరణమును రుచిచూడవు. నీవు ఆ శరీరములో యున్నప్పుడు, నీవు మరణమంతటి నుండి, తీర్పునుండి, మరియు పాపము నుండి, సమస్తము నుండి నీవు స్వతంత్రుడవయ్యావు.

"భోదకుడా, నీవు దానిలోనికి ఎలా ప్రవేశించగలవు?" ఈ ఆలయములో చేరుట ద్వారానా? "అలాగైతే, నీవు ఇంకను తప్పిపోయావు. ఎలాగైనా నీవు దానిలో ప్రవేశింపలేవు, మనకు ఏ పుస్తకము లేదు, "మనము దానిలోనికి ఎలా ప్రవేశించగలము? ఏదో సంఘములో చేరుట ద్వారానా?", లేదండీ! "నీవు దానిలోనికి

"ఎలా ప్రవేశించగలవు?" నీవు దానిలోనికి జన్మించావు. (తీతుకు 3:4-7). (1కొరింథీ 12:13) ఏలయనగా యూదులమైనను, గ్రీకు దేశస్థులైనను దాసులమైనను, స్వతంత్రులమైనను, మనమందరము ఒకే శరీరము లోనికి, ఒకే ఆత్మ యందు బాప్తీస్మము పొందితిమి మనమందరము ఒకే ఆత్మను పానము చేసినవారైతిమి.

పరిశుద్ధాత్మ బాప్తిస్మము ద్వారా, మనము క్రీస్తు యేసు యొక్క శరీరము లోనికి బాప్తీస్మము పొందియున్నాము మరియు పాపము నుండి స్వతంత్రులమయ్యాము. దేవుడు ఇక ఎంత మాత్రము నిన్ను చూడడు. కాని ఆయన క్రీస్తును మాత్రమే చూస్తాడు. మరియు నీవు శరీరములో వున్నప్పుడు. ఆయన ఆ శరీరమునకు తీర్పు తీర్చడు. ఆయన ఇది వరకే దానికి తీర్పు తీర్చియున్నాడు. ఆయన మన తీర్పును తన మీద వేసుకొని, మనలను లోనికి ఆహ్వానించియున్నాడు. మరియు విశ్వాసమునుబట్టి, కృప ద్వారా, మన క్షమాపణను మనము అంగీకరించి, మనము నడుస్తాము. (ఎఫెసీ 1:3-7) మరియు పరిశుద్ధాత్ముడు, ఆయనతో సహవాసములోనికి మనలను తెస్తాడు. మరియు మనము ఇక ఎంతమాత్రము లోక కార్యములు వెంబడి నడువము, కాని మనము ఆత్మలో నడుస్తాము (గలతీ 5:16, 24-25), (బ్రతికించబడ్డాము, వాక్యము మన యొద్దకు వచ్చింది. నాకు బదులుగా ఆయన చనిపోయాడు. నేను సజీవముగా చేయబడ్డాను. ఇక్కడ నేనున్నాను, పాపముల చేత అపరాధముల చేత చనిపోయాము, 'మరలా సజీవులుగా చేయబడ్డాము (ఎఫెసీ 2:1-6). నా ఆశలన్నీ ఆయనను సేవించుటయే, నా ప్రేమ అంతయూ ఆయనకే. నా నడకలన్నియూ ఆయన నామములోనే, లేక నేను ఎటువెళ్ళినప్పటికి, నేను ఏమి చేసిననప్పటికీ, నును ఆయనను మహిమ పరుస్తాను. నేను చేపలు పట్టుచున్నప్పటికి, నేను బంతి ఆట ఆడుచున్నప్పటికీ, నేను ఏది చేసినప్పటికి,"నేను తప్పక నాలో క్రీస్తును కలిగియుంటాను." (కొలస్సీ 1:26-28) అలాంటి జీవితములోనే, ఆ మార్గము తోనే, ఒక మనిషి యుండుటకు ఎదురుచూస్తాడుబీ కొండెములు చెప్పుట కాదు, రచ్చ చేయుటకాదు, పేలటము కాదు, సంఘములను గూర్చి వాదించుటకాదు. నీకు అర్థమైనదా? "ఒకే ఆత్మ ద్వారా మనము ఆ శరీరములోనికి మనము బాప్తీస్మము పొందియున్నాము," మరియు నేను ఆ రక్తమును చూసినపుడు, (క్రీస్తు యొక్క జీవము), నేను మిమ్మును దాటిపోయెదను (నిర్గమ 12:13) (1)



కాబట్టి ఇప్పుడు లోకసంబంధమైన శిక్షావిధిలేదు, మీరు దేనిని గూర్చియు నిన్ను నిందించరు. కాబట్టి ఇప్పుడు క్రీస్తు యేసునందున్నవారికి ఏ శిక్షావిధియును లేదు. శరీరము ననుసరించిగాక, ఆత్మను అనుసరించి నడుచుకొనువారు.

అక్కడే నీవున్నావు. నీ క్రైస్తవ్యమును తీర్పు తీర్చుట ఆ విధముగానే, నావు విశ్రాంతిలో ప్రవేశించావా లేదా అన్నది తెలుసుకొనుట ఆ విధముగానే (హెబ్రీ4:1-11), లోకము ఇక ఎంతమాత్రము నిన్ను బాధించదు నిశ్చయముగా! నీవు చూస్తావు, దానినుండి దూరముగా వెళ్ళిపోతావు. (2)

ఆత్మ వాక్యముతో నడిపించబడుతుంది, కారణము ఏమనగా, వాక్యములో నుండి మాత్రమే ఆత్మ రాగలదు (యోహాను 6:63), నిజమైన దేవునియొక్క ఆత్మ దేవుని వాక్యమును మాత్రమే మాట్లాడగలదు. (3)

ఈ శరీరము దేవుని యొక్క ఆత్మను పొందినప్పుడు, నీలోని ఆ అమర్త్యజీవము, ఈ శరీరము దేవునికి లోబడునట్లు చేస్తుంది. (4) హల్లెలూయ

నీవు ఆలోచించటానికి ఏదో శ్రేష్ఠమైనది యున్నది. అక్కడే నీవున్నావు. ఏ శిక్షా విధియు లేదు. ఆ విధముగానే మనము శరీరములోనికి ప్రవేశిస్తాము. మరియు నీవు శాశ్వతముగా భద్రపర్చబడియున్నావు. బైబిలు ఆ రీతిగా చెప్పియున్నది! (2) దేవుని మూలముగా పుట్టినవాడు పాపము చేయడు (1 యోహాను 5:18) దీనిని మాన గలిగినట్లైతే. సరిగ్గా దీనిని మానగలిగినట్లైతే...కేవలము క్రీస్తులోనికి ప్రవేశించుము. అది అంతయూ వెళ్ళిపోయింది! ఏలయనగా నీ శరీరము ఆత్మకు లోబడుతుంది. అది ఇక ఎంత మాత్రము లోకకార్యములకు లోబడుదు అవి చనిపోయినవి. అవి చనిపోయియున్నవి నీ పాపములో బాప్తీస్మములు పాతి పెట్టబడినవి, మరియు నీవు క్రీస్తులో నూతన సృష్టివై యున్నావు. మరియు నీ శరీరము, సరియైన విధముగా జీవించుటకు, ఆత్మకు లోబడుతుంది.......

స్త్రీలైన మీరు పరిశుద్ధాత్మను కలిగియున్నట్లుగా చెప్పుకొనుచున్నారు, మరలా పొట్టిబట్టలు ధరిస్తూ, అలాంటి కార్యములను చేస్తున్నారు. నీవు వాటిని ఎలా చేయగలవు? నీలో యున్న దేవుని ఆత్మ, నిన్ను అలాటి కార్యములను ఎలా చేయనిస్తుంది? అది ఆలాగున ఉండజాలదు.నిశ్చయముగా అది ఆలాగున యుండదు!

ఆయన ఒక అపవిత్ర ఆత్మ కాదు, ఆయన పరిశుద్ధాత్మయై యున్నాడు.

ఆ ఆత్మకు నీవు లోబడినవుడు, అది నీ యొక్క పూర్తి జీవిని, ఆత్మకు లోబడునట్లు చేస్తుంది.ఆ ఆత్మ బయలుపరచబడిన వాక్యము తప్ప ఇంకేమియూ కాదు (హల్లేలూయా!) నజీవముగా చేయబడినది. దీనిని చేయవద్దని బైబిలు చెప్పినపుడు, ఆ శరీరము త్వరగా దానివైపు తిరుగుతుంది;అక్కడ ఏ ప్రశ్నయు లేదు. అది ఏమైయున్నది? అది పునరుద్ధానము యొక్క బయానాయై (సంచకరువు) యున్నది. (ఎఫెసీ. 1:13-14). ఈ శరీరము మరలా లేపబడు తుంది; కారణమేమనగా అది ఇదివరకై ప్రారంభమైయున్నది. అది ఒకప్పుడు, పాపమునకు, మురికికి, క్షయతకు లోనైయుండెను, కానీ ఇప్పుడు, బయానాను పొందియున్నది. అది ఇప్పుడు పరలోకసంబంధమైనదిగా త్రిప్పబడి యున్నది. ఇప్పుడు, నీవు ఎత్తబడుటలోనికి వెళ్ళబోవుచున్నావని, అది బయానాయై యున్నది. అది బయానా. (4) వాక్యమై యున్న క్రీస్తుతో గుర్తించబడిన వారిలో, ఒకడిగా నేను ఉండుటను బట్టి, ఈ రోజున నేను సంతోషముగా యున్నాను. ఆయనతో నేను గుర్తింపబడి యున్నాను! ఆయనలోనికి బాప్తీస్మము పొందినవారమై, మనము గుర్తింపబడ్డాము, ఆయన పోలికలోనికి గుర్తించబడ్డాము, వాక్యముతో గుర్తించ బడ్డాము అది ఆయనే. నేను క్రీస్తులో యున్నట్టైతే, నేను ఆయన వాక్యమై యున్నాను; ఏలయనగా ఆయన వాక్యమైయున్నాడు, మరియు ఆయన ఏమై యున్నాడో. నేను ను అదేయైయున్నాను. ఆమెన్! నీకు అర్థమైనదా! (5)

రోమా 8:1,"కాబట్టి ఇప్పుడు క్రీస్తు యేసునందున్న వారికి ఏ శిక్షావిధియు లేదు," కేవలము దానిని నమ్మువారు కాదు; క్రీస్తు యేసులో యున్నవారు. శరీరమునను సరింపక ఆత్మను అను సరించియే నడుచుకొవారు. మరియు నా వాక్యము ఆత్మయు జీవమై యున్నది. (యోహాను 6:6)

ఎంతమాత్రము శిక్షావిధిలేదు, పాపమునుండి విడుదల, లోక సంభంధమైన చింతల నుండి విడుదల, శిక్షలేదు. ఎందుచేత? ఒకే ఆత్మ ద్వారా, ఒకే శరీరములోనికి బాప్తీస్మము పొందిన వారికి (1 కొరింథీ.12:13), అక్కడ గొర్రెపిల్ల యొక్క రక్తము అన్వయించబడినది. పరలోకపు దేవుడే నిన్ను అంగీకరించాడు. ఆయన జీవము నీలో యున్నది మరియు మీరు దేవుని యొక్క కుమారులు మరియు కుమార్తెలై యున్నారు. (రోమా 8:16).



అది ఇప్పుడు మనిషిని, ఒక మనిషిగా చేయుట మాత్రమే గాక, అతనిలో యున్న అతీతమైన, అతీతమైన, అతీతమైన, అతీతమైన, అతీతమైన జీవము తిరిగి వచ్చియున్నందున బట్టి అతడు ఒక దేవుని యొక్క కుమారుడు మరియు దేవుని యొక్క కుమార్తెయై యున్నారు. మరియు నిన్ను ఒక పాపినుండి, లోక కార్యముల నుండి, ఒక సంఘసభ్యుని నుండి, మరియు ఒక సంఘశాఖకు వెళ్ళేవాడి నుండి, ఒక తిరిగి జన్మించిన క్రైస్తవుడిగా, ఆత్మతో నిన్ను మార్చి వేస్తుంది.

మరియు దేవుని యొక్క జీవము నీవు నడుస్తూ యుండగా , ఇనప పట్టెడ నుండి నిప్పు రవ్వలు లేచినట్లుగా, సంపూర్ణమైన సద్గుణముతో ప్రేమతో, సాధువుగా, పరిశుద్ధాత్ముడు మాట్లాడుచు, కదులుచూ యుంటాడు. ఓ అయ్యో! అక్కడే నీవు యున్నావు. వర్తమానము వింటూ, అగ్ని స్థంభమును గమనిస్తు, ధన్యమైన నిరీక్షణ ప్రకారము, నేను మరణములో నుండి జీవమునకు దాటియున్నాను. (యోహాను 5:24) గమనించండి, అందుచేత, ఏశిక్షా విధియును లేదు.

నీ గుణశీలము, దేవుని యొక్క గుణశీలమై యున్నది. అది ఏమిటి, ఒక చిన్న సామాన్యమైన పని? లేదండీ! దేవుడు తీర్పు తీర్చు దేవుడై యున్నాడు. ఆయన ఒక ఒక ఖచ్చితత్వ దేవుడైయున్నాడు. అది ఖచ్చితముగా వరుస మీద వుండవలసి యున్నది. ఇంకా ఏదియు దానిని చేయలేదు. నీవు ఆ విధమైన గుణశీలమై యున్నావు కారణము నీవు నీ తండ్రీ యొక్క గుణశీలమైయున్నావు.

మన హృదయము మన ముందు దోషారోపణ చేయనియడల, మనమేమి అడిగినను అది అయన వలన మనకు దొరుకును (1 యోహాను 3:20-22), చూడండి. మనకు తెలుసు. కాని పాపము మన హృదయములో యున్నదైతే, అప్పుడు మనము కనీసము ప్రారంభించలేదు. చూడండి? నీవు తప్పక పాపము నుండి స్వతంత్రుడవు కావాలి. మరియు నీవు పాపము నుండి స్వతంత్రుడవ్వే ఒకే మార్గము, ఆయనను లోనికి పోదుము. అది ఒక్కటి మాత్రమే పాపమును కప్పునదై యున్నది, క్రీస్తు (6).

కాబట్టి ఇప్పుడు క్రీస్తు యేసులో యున్న వారికి ఏ శిక్షావిధియును లేదు. కారణము ఆత్మ సంబంధమైన మనిషి, ఒక ఆత్మ సంబంధమైన ఆత్మను కలిగి యున్నాడు. అది ఎన్నడూ చనిపోదు. మరియు శరీర సంబంధమైన మనిషి, అతని చుట్టూ ఒక మతసంభంధమైన వాతావరణమును కలిగి, ఆయనను ఆరాధించ

గోరుతాడు, కాని అతడు శరీరసంబంది; అతడు ఒక అవిశ్వాసి కాదు, కాని ఒక శరీరసంబంధమైన విశ్వాసి; మరియు ఆ రకమే నిరాకరించబడినది (రోమా 8:5-8),(7) అది అద్భుతముగా లేదా, ప్రార్ధనా వరుసలోనికి వచ్చే ప్రతీ ఒక్కరు, ఇలా అంటే, నేను ఒక క్రైస్తవుడను. నాకు శిక్షావిధిలేదు. నా హృదయము నా మీద దోషారోపణ చేయదని నాకు తెలుసు. ఈ రోజుతో నేను శ్రమపడుట అంతమవుతుందని, ఏదో నాకు చెపుతుంది? అదే. నీవు చేయబోవుచున్నావు. నీవు ఇక్కడ నుండి ఒక్క దానితో బయటకు వెళతావు నీవు ఎంత ఉద్రేకములో వచ్చినను లెక్కకాదు, నీవు అలాగు ఎంత చేసినను, ఆ పరిపూర్ణమైన విశ్వాసము ఒక నిజస్వరూపముగా, దానికై అది నీలో, ప్రత్యక్షపరచబడి మరియు గుర్తించబడు వరకు అది పని చేయదు.(8) అది అచ్చట ఉన్నప్పుడు, ఏదియు నిన్ను అందులో నుండి కదిలించజాలదు.

గమనించండి! ఇప్పుడు, అలాగైతే, దేవుని యొక్క గృహములో నీవు ఒక దేవుని కుమారుడవు (హెబ్రీ 3:6) నీవు దేవుని యొక్క ఏర్పాటులో నీవు ఒక భాగము. రోమా 8:1 "కాబట్టి ఇప్పుడు క్రీస్తు యేసునందున్న వారికి ఏ శిక్ష విధియును లేదు". ఏలయనగా వారు లోకమునకు చనిపోయారు, ఆయనలో సజీవులయ్యారు, దేవుడు దేనికొరకైతే వారిని వాడుకొన్నాడో, ఆ వాక్యమును తయారు చేయుచూ, ఈ ప్రస్తుత దినమున జీవించున్నారు. ముందుగా నిర్ణయించబడిన వారు, ఈ వధువు పుస్తకములో వారి యొక్క పేర్లు ఉంచబడియున్నవి. ఆ హృదయములో యున్న విత్తనమ పై నీరు పడినపుడు, అది క్రీస్తు వధువుగా పైకి లేపుతుంది. ఓ అయ్యో! అది యుండవలసినంతా పరిపూర్ణముగాయున్నది. ప్రతి యుగములో అది అలాగునే యుండియున్నది.

నీవు ఎరిగియుండియు ఆయన వాక్యములో నడువకుండా, మరియు నీవు తప్పక చెప్పవలసిన వాటిని నీవు చెప్పకుండా, నీవు ఎలా విశ్వాసమును కలిగి యుండగలవు? అక్కడ నీవు తప్పక భోధించవలసిన విషయములున్నవి. కాని నీవు వాటిని భోధించుట లేదు. అక్కడ నీవు చెప్పవలసిన వాటిని నీవు చెప్పలేకపోవు చున్నావు, మరియు నీవు తప్పుగా యున్నావని తెలిసి, నీవు ఎలా విశ్వాసమును కలిగి యుండగలవు?



అయితే అక్కడ నీకు ఏదైనా దోషారోపణయున్నదా, అలాగైతే నీవు తప్పక మౌనముగా యుండుట మంచిది. అలాగైతే నీవు కేవలము పిచ్చి మాటలు మాట్లాడు చున్నావు. నీవు సత్యమును చెప్పుటలేదు. నీవు తప్పక చెప్పవలసిన వాటిని నీవు చెప్పుటలేదు. (9).

ఇప్పుడు మన పాపములను మనము ఒప్పుకొన్ననట్టైతే మనలను క్షమించుటకు ఆయన నీతిమంతుడై యున్నాడు(1యోహాను 1:9), అందుచేత మనము ఎన్నడూ తీర్పులో నిలబడవలసిన పనిలేదు.

నేను క్రీస్తులో అంగీకరించబడినట్లైతే, మరియు క్రీస్తు నా తీర్పును తీసుకొన్నట్లైతే నా పాపముల కొరకు నేను ఆయనను నా ప్రాయశ్చిత్తముగా అంగీకరించినట్లైతే, దేవుడు ఎలా నాకు తీర్పుతీర్చగలడు? ఆయన క్రీస్తుకు తీర్పు తీర్చినప్పుడు, ఆయన నాకు తీర్పు తీర్చియున్నాడు. అప్పుడు నేను తీర్పునుండి స్వతంత్రుడనయ్యాను."నేను ఆ రక్తమును చూసినప్పుడు, మిమ్మును నశింపచేయక దాటిపోయెదను, (నిర్గమ 12:13) కాని దుష్టులు ఆ రీతిగా ఉండరు. ఒక యాతన స్థలములోనికి అతడు వెళతాడు. దుష్టులు యాతన స్ధలములో సజీవముగా యుంటారు. (లూకా 16:19-31), (10)

అక్కడ దేవుని యొక్క ఏర్పాటులో ఎల్లప్పుడూ ఒక ఓడ యుండియున్నది. అక్కడ నోవాహు కాలములో తన ప్రజల రక్షణ కొరకు అక్కడ ఒక ఓడ యుండి యున్నది. అక్కడ ధర్మశాస్త్రపు కాలముల ఒక ఓడ యుండియున్నది. అదే దర్మశాస్త్ర కాలములో యున్న నిబంధన మందసము. వారు ఆ ఓడను వెంబడించారు.మరియు అక్కడ ఒక మూడవ యుగమున్నది, నోవాహు కాలములో ఒక ఓడయున్నది, అది ఒక సంఘశాఖ కాదు,లేక నీవు చేయు మంచి పనులు కాదు, అది ఒకే ఆత్మ ద్వారా (1కొరింథీ 12:13) ఒకే శరీరము లోనికి బాప్తీస్మము (ఎఫెసీ 4:6: యేహాను 3:3-8). నీవు ఒకే శరీరము లోనికి బాప్తీస్మమను పొందియున్నాము, (1 కొరింధీ 2:13).

ఒకే ఆత్మ సంబంధమైన బాప్తీస్మము (ఎఫెసీ 4:6: యేహాను 3:3-8). నీవు ఎంత మంచివాడవైనా, ఎంత చెడ్డవాడవైనా, ఏమైయున్నప్పటికి లెక్క కాదు, పరిశు ద్ధాత్మ బాప్తీస్మము ద్వారా, నీవు ఆ రాజ్యములో యన్నావు. చూడండీ? ఆ ఒకే

మార్గము గుండా మాత్రమే నీవు లోనికి వస్తావు. అది అంతయు చిందించబడిన రక్తము క్రింద, ఆ జయించువారు.(ప్రకటన 12:11). ఏలయనగా నిన్ను నీవు జయించుకొనలేవు, అది ఆయనే నీ కొరకు జయించు యన్నాడు.నీవు విశ్రమించు చున్నావు....(హెబ్రీ 4:1-3, 10-11)"నేను అక్కడ యున్నానని, అలాగైతే నాకు ఎలా తెలుసు?" నీవు ఎలాంటి జీవితమును జీవిస్తున్నావో గమనించుము. నీ చుట్టూ చూడుము.దానంతట అవే నీలో నుండి జీవించుచున్నదేమో చూడుము,లేక నీవు లాగుచు, దానిని చేయుటకు శ్రమపడినట్లైతే అప్పుడు నీవు దానిని చేయచున్నావు.

నీవు జయించవలసినది ఏమనగా నిన్ను నీవే, నీ ఆలోచనలు, నీ సంగతులు, మరియు నిన్ను నీవు ఆయనకు లోపరచుకొనుము. ఆయన నీ కొరకు జయిస్తాడు. ఆయనకు ఆ మార్గము తెలుసు, మనకు తెలియదు. (11)

నీవు క్రీస్తులో యున్నంతకాలము, నీవు బైబిలులో యున్నావు; నీవు ఆయనలో యున్నావు. బైబిల్లో నీవు ఉన్నావు. నీవు క్రీస్తులో యున్నంతకాలము, నీవు నీ యొక్క బైబిలు యొక్క సంపూర్ణతలో యున్నావు. నీవు క్రీస్తులో యున్నపుడు, నీవు నీ యొక్క సంపూర్ణమైన స్థానములో యున్నావు. (12)

ఈ యుగములోని విశ్వాసులు ఈ దినము కొరకు ఆయన ఏమి వాగ్దానము చేశాడో దానిని నమ్మవలసియున్నది. వారు సరిగ్గా రక్షించబడుటకు ఓడలోనికి వచ్చునట్లుగా వారు రావాలి (ఆది 7:1), రక్షించబడుటకు వారు ఐగుప్తునుండి బయటకు వెళ్ళునట్లుగా, రక్షించబడుటకు వారు క్రీస్తులోనికి రావాలి, వాక్యవర్తమానము లోనికి రావాలి అదే, ఆయన నిన్న, నేడు నిరంతరము ఒకే రీతిగా యున్నాడు (హెబ్రీ13:8)

నీవు దానిలోనికి ఎలా ప్రవేశించగలవు? బాప్తీస్మము ద్వారానా, నీటి బాప్తీస్మము ద్వారానా? ఒకే ఆత్మ ద్వారా మనమందరము ఒకే శరీరము లోనికి బాప్తీస్మము నొందియున్నాము (1కొరింథీ 12:13; ఎఫెసీ 4:4-6),

ఆయన వాగ్దాన వాక్యమును, నీవు దానిని అనువదించవలసిన పనిలేదు. నీవు ఏమి చేస్తున్నావు. ఆయన ఏమి చేస్తానని వాగ్దానము చేసాడో, ఆయన దానిని నీ



ద్వారా అనువదిస్తాడు. ఆయనను వెంబడించు సంఘము, ఎంతగా ఆయన వలె యుంటుందనగా చివరకు ప్రజలు దానిని తెలుసుకుంటారు. శృంగారమనే దేవాలయము ద్వారము నొద్ద, ఆ మనిషి యొక్క స్వస్థతను గూర్చి ప్రశ్నించ బడినప్పుడు పేతురు మరియు యోహాను వైపు చూడండి. వారిద్దరు విద్యలేని పామరులని, ఆ యాజకులు గ్రహించి, వారు యేసుతో కూడా యుండి యున్నవారిని, గ్రహించి వారు చెప్పుకొనిరి. కారణం ఏమిటి? ఆయన చేసిన కార్యములే వారును చేయుచున్నారు (అ॥కా 3:1-11).(13)

ఆ కారణము చేతనే ఎత్తబడుట భిన్నముగా ఉంటుంది, మరియు అది అబ్రహాము యొక్క రాజసంతానమునకు మాత్రమే. అది సహజసంబందమైన, సంఘము యొక్క శరీరసంబంధమైన సంతానము ద్వారా రాదు. అది అబ్రహాము ద్వారా, దేవుని వాక్యము యొక్క రాజసంతానముగా యుంటుంది, రాజసంతానము. ఆ కారణము చేతనే ఎత్తబడుట మొదలగుట యుండవలసియున్నది, కారణము గుర్తించుకోండి, సజీవులుగా నిలిచియుండు మనము, నిద్రించిన వారిని మనము అడ్డగించము, వారిని ఆపము, ఏలయనగా దేవుని యొక్క బూర మ్రోగుతుంది, క్రీస్తునందుండిన మృతులైన వారు తిరిగి లేతురు. ఆ మీదట సజీవులమై నిలిచి యుండిన మనము వారితో కూడా ఏకముగా దేవుని యొక్క బూర మ్రోగుతుంది, క్రీస్తునందుండిన మృతులైన వారు తిరిగి లేతురు. ఆ మీదట సజీవులమై నిలిచి యుండిన మనము వారితో కూడా ఏకముగా ప్రభువును ఎదొర్కొనుటకు, ఆకాశ మండలమునకు, మేఘముల మీద కొనిపోబడుదము. (1థెస్స.4:15:17). గమనించండి, అది మరల వ్రాయబడినది. మరియు ఆ వెయ్యి సంవత్సరములు గడచు వరకు కడమ మృతులు బ్రతుకలేరు. (ప్రకటన 20:5).

ముందుగా నిర్ణయించబడిన, ఆత్మ సంబంధమైన, అబ్రహాము యొక్క రాజసంతానమునకు అక్కడ తీర్పులేదు. ఏలయనగా వారు నిత్యజీవమునకు ముందుగానే నిర్ణయించబడి యున్నారు. వారు దేవుడు సిద్దపర్చిన బలి అర్పణను అంగీకరించి యున్నారు. ఆ బలిఅర్పణ క్రీస్తుగా యున్నాడు, వాక్యము పరి. యోహాను 5:24, నా మాటలు విని, (వాక్యమును గ్రహించువాడు, ఏ త్రాగుబోతుయైనా దానిని వినగలడు, మరియు దూరముగా నడిచివెళ్ళిపోగలడు)...కాని నా మాటలు విని,-నా మాటను గ్రహించువాడు, మరియు నన్ను పంపిన వానియందు విశ్వాసముంచువాడు,

నిత్యజీవము గలవాడు, మరియు వాడు తీర్పులోనికి రాక మరణములోనుండి జీవము లోనికి దాటియున్నాడు. అవునండీ. (14) నిద్రించుచున్న కన్యక, అన్య కన్యక, ఆ సమయములో రక్షించబడదు; ఆమె ఇదివరకే రక్షించబడింది, కాని వధువులో యుండుటకు నిరాకరించియున్నది. మరియు ఆమె మాత్రమే. ఆమె శుద్ధీకరణ కొరకు శ్రమల కాలము గుండా వెళుతుంది. (ప్రకటన 6:12-17).

ఇంకను ఆ దీన వ్యక్తి చెప్పినట్లుగా , " నాభర్త మరియు కుమారుడు, ఇంకను "లోకమును మరియు లోకములో యున్నవాటిని ప్రేమిస్తున్నారు"... చూడండి. ఆ విమోచనను వారు అంగీకరించలేదు, కారణము నీవు దానిని అంగీకరించినపుడు, అది దానంతటు అదే నిన్ను శుద్ధిచేస్తుంది. "దేవుని మూలముగా పుట్టినవాడు పాపము చేయడు." (1 యోహాను 3:9). అతనిలో ఆ ఆశయే లేదు, లోక కార్యముల కొరకు అతనిలో ఏ ఆశయు లేదు (హెబ్రీ 10:2)

యేసు అన్నాడు, లోకమును ప్రేమించువానిలో (ఇప్పుడు లోక క్రమము), లేక లోక కార్యములు, కనీసము దేవుని యొక్క ప్రేమ యుండదు (1 యోహాను 2:15-17). అతడు పెండ్లికుమారునితో ప్రేమలో యున్నాడు (యోహాను 14:21 - 23). చూడండి? అందుచేత, ఆమె (బుద్ధిలేని కన్యక, ఆ జరిమానాను చెల్లించవలసి యున్నది. (రోమా 6:23). ఆ సమయములో ఆమె రక్షించబడలేదు, ఇప్పుడు ఆమె నిత్యమైన మరణమునుండి రక్షించబడింది; కాని ఆమె తన శుద్ధీకరణ కొరకు శ్రమలకాలము గుండా వెళ్ళవలసి యున్నది, కారణమేమనగా ఆమె శుద్ధీకరణము కొరకు క్రీస్తును, వాక్యమును ఆమె తిరస్కరించియున్నది (మత్తయి 25:1-13). ఆమె క్రియలను బట్టి ఆమె శ్రమపడాలి, కాని వధువు వాక్యముగా మారింది. క్రీస్తు ద్వారా ఆమెకు ఒక సంపూర్ణమైన ప్రాయశ్చిత్తము చేయబడింది, కారణము ఆయన వాక్యమై యున్నాడు. ఆ శరీరము తిరిగి ఇచ్చివేయబడింది, ఆ శరీరము తిరిగి చీల్చబడినప్పుడు (యెషయా 53:3-6), వధువు ఆ శరీరములో యున్నది, ఏలయనగా అదంతా వాక్యమైయున్నది! "ఆమెన్! నీవు దానిని చూస్తావా? సహోదరుడు బ్రెన్హాంకు వేయబడిన ప్రశ్న : నీవు బోధించిన విధానములో కాకుండా, ప్రభువు నందు విశ్వాస ముంచిన ప్రజల సంగతి ఏమిటి?



వారు దీనిని నమ్మవలసిన పని లేదు, నేను భోదించినట్లుగా వారు నమ్మవలసిన పని లేదు చూడండి? వారిని నమ్మవలసిన పనిలేదు.. చివరిదినపు వర్తమానమును. వారు రక్షించ బడతారా? అవును. వారు ప్రభువును నమ్మినట్లైతే (మార్కు 16:18) కానీ వారు సమ్మతించకుండా ఇలా అన్నట్లైతే, "ఆయన వాక్యమై యున్నాడని నేను నమ్మను ఇది సత్యమని నేను నమ్మను. పరిశుద్ధాత్మ బాప్తీస్మమును నేను నమ్మను" అంటే అది చూసేదేమంటూ వారు ఎటు వెళ్ళుచున్నారో చూపుతుంది. అదే శ్రమకాలము కానీ వాక్యమును దానియొక్క సంపూర్ణతలో అంగీకరించువారు, నేను దానిని భోదించుటలేదు. కారణము బైబిలు ఆ రీతిగా చెపుతుంది. అది ఉచితమైయున్నదని అంగీకరించువారు, కారణము ఏమనగా వాక్యమునకు ఇదివరకే తీర్పుతీర్చబడింది.

నేను వాక్యము యొక్క పరిపూర్ణతను తిరస్కరించినపుడు, అప్పుడు నేను తిన్నగా తాకట్టు కొట్టులోనికి వెళ్ళిపోతాను. చూడండి? అప్పుడు తిరిగి నేను బయటకు వచ్చుటకు పోరాడుట, నేను పోరాడగలినట్లైతే, కాని ఆయన నన్ను విమోచించి యున్నాడు. (15)

కాలమంతయు ముగించబడిన తరువాత, పాపమంతా వెళ్ళిపోయింది, వెయ్యేండ్ల పాలన యొద్ద తీసివేయబడింది. అది గొప్ప దవళసింహాసనము నొద్ద. ప్రకటన 20:11-15) లోకము అగ్నితో దహింపబడిన తరువాత, పరలోకమునుండి వచ్చు పరిశుద్ధమైన అగ్నితో బాప్తీస్మము పొందిన తరువాత, పాపమంతా ముగించబడింది. అన్ని సూక్ష్మ జీవులు చనిపోవును దయ్యములన్నీ వెళ్ళిపోవును; అన్ని శోధనలు వెళ్ళిపోతాయి. చెడు అంతా వెళ్ళిపోతుంది (ప్రకటన 20:7-10) అప్పుడు దేవుడు ఏమి చేస్తాడు? ఆయన భూమి మీద పరిపాలించగలడు, కారణము పాపమంతా వెళ్ళిపోతుంది (2పేతురు 3:10-13)

అది అదే విషయము, అగ్నితో నీకు పరిశుద్ధాత్మ బాప్తీస్మమును ఆయన నీకిచ్చినపుడు (మత్తయి 3:11-12). ఆయన వచ్చి నీతో జీవించగలడు, మరియు మనము క్రీస్తు యేసుతో పరలోకపు స్థలములలో కూర్చొనగలము (ఎఫెసీ 2:6), కారణమేమనగా మనము ఇదివరకే ఆయనలో యున్నాము! ఉండబోవుట కాదు.

ఇప్పుడే మనము. క్రీస్తు యేసుతో కూర్చుండియున్నాము! మనము దానిలోనికి ఎలా వెళ్ళగలము? పరిశుద్ధాత్మ బాప్తీస్మము ద్వారా, ఒకే ఆత్మ ద్వారా మనమందరము ఒకే శరీరములోనికి, క్రీస్తులోనికి బాప్తీస్మము పొందియున్నాము. ఇప్పుడే మనము ఆయనలో యున్నాము, ఉండబోవుట కాదు, మనము యున్నాము! ఆయన మనలో యున్న ఆత్మ మీద, ఆయన గొప్ప ఆత్మ సంబంధమైన రాజైయున్నాడు. కారణము ఏమనగా మనము ఆదిలో ఆయనలో యున్నాము. (16)

బాగుంది. అలాగైతే, క్రీస్తులో యున్న జీవము మనలో యున్నట్లైతే ఆయన కలిగియున్న అవే ఫలములను మనము ఫలిస్తాము, అది తప్పక.

కాని, ఈ రోజున, ఎలాటి కలగలుపు ప్రజలు లోనికి వచ్చారు. దానిని ఆలోచిస్తే, ఈ రోజున క్రైస్తవ్యము ఎంత మృదువైన కార్యముగా మారింది. వారు చేసేదంతా, వారి పేరును పుస్తకములో వ్రాయించుకొనుటయే, మరియు ఎవరో వారిని చిలకరించి, ఆ సేవకునికి కుడిచేతి సహవాసమును ఇస్తారు, దానికున్నది అంతమట్టుకే, అలాగునే ముందుకు వెళ్ళిపోతారు, అది క్రైస్తవ్యము కాదు..

క్రైస్తవ్యము అనగా స్వపరిత్యాగమై యున్నది. “ప్రతిరోజు నీ సిలువను ఎత్తుకోవాలి, ఆయనను వెంబడించాలి.” (మార్కు 8:34-35; లూకా 9:23-24) లోకకార్యములకు చనిపోమ్ము. అప్పుడు దోషారోపణ అంతా పోయినప్పుడు, కాబట్టి ఇప్పుడు క్రీస్తు యేసునందున్న వారిని ఏ శిక్షావిధియును లేదు. నీవు ఆయనలోనికి ఎలా ప్రవేశిస్తావు? చేరుట ద్వారానా? కరచాలనము చేయుట ద్వారానా? కాదు ఒక సమైఖ్య ద్వారానా? విద్య ద్వారానా? “ఒకే ఆత్మ ద్వారా మనమందరము ఒకే శరీరము లోనికి బాప్తీస్మము పొందియున్నాము.”

పరిశుద్ధాత్మ బాప్తీస్మము ద్వారా, మనము క్రీస్తులో యున్నాము. “కాబట్టి యిప్పుడు క్రీస్తుయేసునందున్న వారికి ఏ శిక్షావిధియులేదు, శరీరము ననుసరించిగాక, ఆత్మను అనుసరించి నడుచుకొనువారు.” ఆమేన్. ఓ, అది ఎవరినైనా కేకలు వేయునట్లు చేస్తుంది.



Reference

1) Hebrews Chapter 586 Part 1 (57-0908M), par. 109-118
2) Hebrew's Chapter 4" (57-0901E), par 209-211
3) And Thy Seed Shall Possess The Gate Of His enemy (62-0121), par 198-201
4) Who Is This Melchisedek (65-0221), par 70-73.
5) "Unveiling Of God (64-0614M), par. 294
6) "Token" (63-0901M), par. 330-335
7) "Question & Answers (57-1006), par. 598
8) "Perfect Faith (63-0825E), par. 76-78
9) "God's Only Provided Place Of Woship, (65-1128M), par, 261
10) Questions & Answers (57-1002), par. 400-402
11) "How Can I Overcome (63-0825M), par 68-72
12) Questions & Answers (64-0830M), par 194
13) "God's Chosen Place Of Worship (65-0220), par. 91-94
14) "The Seed Is Not Heir With The Shuck" (65-0218), par. 63-65
15) "Questions&Answers (65-0823M), par. 151-157, Q-No. 247
[16] "Future Home", par. 240-241
[17] "Be Not Afraid. (63-0607), par. 104-106

Spiritual Building-Stone No. 83 (new 2018) from the Revealed Word of this hour, compiled by: Gerd Rodewald, Friedenstr. 69, D-75328 Schomberg. Germany WWW.bible believers, de, Fax: (+49) 72 35 33 06

There's coming one with a Message that's straight on the Bible, and quick work will circle the earth. The seeds will go in newspapers, reading mate- rial, until every predestinated seed of God has heard It.

(Bro. Branham in "Conduct-Order-Doctrine", page. 724)

Daniel Kattupalli
(p.o) kuntamukkala, (via) mylavaram,
krishna Dist, A.P. pin-521 230.
cell: 9553630188
email: dkattupallivižgmail.com“